
# ఒక యౌవన విధవరాలు కుటుంబాన్ని సంపాదించుకొనుట

**ప్రార్థన :** "దేవా, రూతు, నయోమి మరియు బోయజులవలె పిల్లలు కూడా తమ బంధువులను ప్రేమించడానికి సహాయంచేయి."



**రూతు 1–4** అధ్యాయాలు చదివి, ఒక గొప్ప ప్రేమకథను గూర్చి బోధించడానికి సిద్ధపడండి.

- రూతు కొరకు బోయజు ప్రేమ, ఆయనయందు విశ్వాసముంచిన వారిని, క్రీస్తు మనలను ఏవిధంగా ప్రేమించెనో, మరియు విడిపించెనో ఉదాహరణముగా స్పష్టపరచుచున్నది.
- కథ పై వారమునకు ఎక్కువగా సమయము గడపవలెను, లేక దాని భాగములతో మాత్రమే వ్యవహరించవలెను.
- ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ రూతు కథను చెప్పాలి. ప్రతి అధ్యాయంలోని ప్రధాన ఘట్టాలను చెప్పడానికి ముగ్గురు లేదా నలుగురు పిల్లలను సిద్ధపర్చవచ్చు.

**మొదటి అధ్యాయం :**

- ఒక ఇశ్రాయేలీయుడు తన భార్యయైన నయోమి మరియు ఇద్దరు కుమారులతో మోయాబులో నివసించడానికి వెళ్ళాడు. ఇద్దరు కుమారులు ఓర్పా మరియు రూతు అనబడే ఇద్దరు మోయాబు స్త్రీలను పెళ్ళిచేసుకొన్నారు.
- ముగ్గురు పురుషులు మరణించారు. నయోమి మరియు ఆమె కోడండ్లు విధవరాళ్ళయినారు. ఆహారం కొరకు నయోమి ఇశ్రాయేలు దేశానికి తిరిగి వెళ్ళవల్సివచ్చింది.
- రూతు మరియు ఓర్పా నవోమితో వెళ్ళగోరెను, కాని ఆమె వారి తల్లిదండ్రుల గృహములకు మళ్ళీ వెళ్ళవలయునని వారితో చెప్పెను.
- ఓర్పా ఏడ్చి, తన తల్లిదండ్రుల దగ్గరికి తిరిగి వెళ్ళిపోయింది. కాని రూతు తన అత్తయైన నయోమిని వదిలి వెళ్ళకుండా తన ప్రేమను మరియు నమ్మకత్వాన్ని చూపించింది. ఆమెతో పాటు ఇశ్రాయేలు దేశానికి రానివ్వమని వేడుకొంది.

**2వ అధ్యాయం :**

రూతు బోయజు పొలంలో పరిగె ఏరుకొంటున్నప్పుడు ఆస్తిపరుడైన బోయజు రూతును కనికరం తోనూ, గౌరవంతోనూ చూసుకోవడం ద్వారా తన ఉన్నతమైన హృదయాన్ని కనపర్చాడు. ఇశ్రాయేలీయుల ధర్మశాస్త్రంలో, పేద ప్రజల కొరకు పరిగె వదిలేయాలన్న నియమముంది.

- రూతు తన కొరకు మరియు నయోమి కొరకు ఆహార ధాన్యం ఎక్కడ సంపాదించింది? (2:3)
- పొలంలో రూతు ఎలా పనిచేసింది? (7వ వ)
- రూతు పేదరాలు గనుక పరదేశస్థురాలు గనుక బోయజు ఆమె పట్ల అనుచితంగా ప్రవర్తించాడా? (14–15 వచనాలు)
- తన అత్తయైన నయోమికి సహాయం చేయడానికి రూతు ఏం చేసింది? (18వ వచనం)

**3వ అధ్యాయం :**

- తనను పెళ్ళి చేసికొని తన హక్కులను కాపాడే బాధ్యత తీసకోమని బోయజును అడగడం ద్వారా రూతు ఎంతో ధైర్యాన్ని కనపరిచింది.
- హింసలు చెలరేగినప్పుడు ఆనాథలుగా మారిన వారిని పేదరికంతో అల్లాడుతున్నవారిని లేదా వారసుడు లేకుండా మరణిస్తున్న వారిని సమీప రక్తబంధువు విడిపించాలని వారి సనాతన చట్టం నిర్దేశిస్తుంది.
- మనలను సాతాను నుండి విడిపించిన యేసుకు బోయజు సూచనగా ఉన్నాడు.

**4వ అధ్యాయం :**

- రూతుకు తన కన్నా దగ్గరి బంధువైన వ్యక్తితో బోయజు జ్ఞానయుక్తంగా నడుచుకొన్నాడు. అందువల్ల ఆ బంధువు బోయజునే రూతును పెళ్ళిచేసుకోమని చెప్పాడు.
- బోయజు మరియు రూతు పెళ్ళిచేసుకొని తమ బిడ్డ యొక్క పెంపకం నయోమికి అప్పగించడం ద్వారా ప్రేమను చూపించారు.
- యేసు యొక్క పూర్వికుడు మరియు ఇశ్రాయేలు రాజులలో అతి గొప్పరాజైన దావీదుకు రూతు ముత్తవ్వ అయ్యింది.

రూతు కథలోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి. ఆరాధనను నడిపించే ముఖ్య నాయకున్ని సంప్రదించి ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయం చేయాలి.

**పెద్ద పిల్లలు** లేదా పెద్దవారు ఈ పాత్రలు ధరించాలి : **రూతు, నయోమి, కథకుడు.**

**కథకుడు :** కథకుడు కథను సంక్షిప్తము చేసి మరియు పిల్లలు ఏమి చెప్పవలెనో, ఏమి చేయవలెనో జ్ఞాపకమందుంచుకొనునట్లు సహాయపడు

**చిన్న పిల్లలు** ఈ పాత్రలు ధరించాలి : **ఓర్పా, పనివాళ్ళు,** వారు తమ చేతులతో ధాన్యమువలె ఆకులు మరియు పుల్లలు చేత పట్టుకొని యుండుట.

## నాటిక

**కథకుడు:** రూతు మొదటి అధ్యాయం నుండి కథలోని మొదటి భాగం చెప్పి “నయోమి తన కోడండ్లయిన ఓర్పా మరియు రూతులతో ఏమంటున్నదో వినండి” అనాలి.

**నయోమి:** నా భర్త మరణించాడు. మీ భర్తలూ మరణించారు. మనల్ని పోషించేవారెవరూ లేరు. నేను తిరిగి ఇశ్రాయేలు దేశం వెళ్ళి ఆహారం దొరుకుతుందేమో చూస్తాను. మీరు మీ ఇండ్లకు తిరిగి వెళ్ళండి.

**ఓర్పా:** నయోమిని కౌగలించుకొని ఏడ్వాలి. తర్వాత అక్కడి నుండి వెళ్ళిపోవాలి.

**రూతు:** మోకాళ్ళూని నయోమితో “నీ వెక్కడికెళ్తే నేనక్కడికే వస్తాను. నీవు నివసించే చోట నేనూ నివసిస్తాను. నీ ప్రజలే నా ప్రజలు. నీ దేవుడే నా దేవుడు. నీ వెక్కడ మరణిస్తే నేనక్కడే మరణిస్తాను.”

**కథకుడు:** రూతు 2వ అధ్యా. నుండి కథలోని 2వ భాగం క్లుప్తంగా చెప్పి “రూతు నయోమితో ఏమంటున్నదో వినండి” అనాలి.

**రూతు:** “అత్తమ్మా! మనకు ఆహారం కావాలి నేను ఎవరి పొలంలోకైనా వెళ్ళి పరిగె ఏరుకొనివస్తాను.” అంటూ కొంత దూరం వెళ్ళి నేల మీద ధాన్యం ఏరినట్టుగా నటించాలి. అక్కడ మరికొందరు కూడ పొలంపనులు చేస్తున్నట్టుగా అభినయించాలి.

**బోయజు:** సేవకులారా నా పొలంలో పరిగె ఏరుకొంటున్న ఆ స్త్రీ ఎవరు?

**పనివాళ్ళు:** ఆమె రూతు. పరదేశియైన ఒక నిరుపేద విధవరాలు. ఆమె చాలా కష్టపడి పనిచేస్తుంది అసలు విశ్రాంతి తీసుకోదు.

**బోయజు:** రూతు దగ్గరికెళ్ళి "రూతూ నీవు నయోమి పట్ల చూపించిన దయను గూర్చి విన్నాను. నా పొలాలలో కోత అయిపోయేంతవరకు ఇక్కడే ఉండి ధాన్యం ఏరుకో మా పనివారితో ఇక్కడే భోజనం చేయి. (తర్వాత పనివారి దగ్గరికివెళ్ళి "రూతును ఇక్కడ పరిగె ఏరుకోనివ్వండి ఆమెను ఇబ్బంది పెట్టకండి. మీరు పంట కోసేటప్పుడు కొంత ధాన్యం వదిలేయండి. ఆమె ఏరుకొంటుంది" అనాలి.)

**కథకుడు:** సాయంత్రం ఇంటికెళ్ళిన తర్వాత రూతు నయోమితో ఏమంటున్నదో వినండి.

**రూతు:** అత్తమ్మా! బోయజు పొలంలో నేను ఎంత ధాన్యం ఏరుకొచ్చానో చూడు. ఇది నీ కొరకే!

**నయోమి:** అమ్మా మనకు బోయజు దగ్గరి బంధువు. నిరుపేద విధవరాండ్రైన మన పట్ల అతడు దయ చూపించాడు. దేవుడతన్ని దీవించును గాక! ఈ కోత కాలం ముగిసేదాకా నీవు ఇంకెవరి పొలానికీ వెళ్ళకు.

**కథకుడు:** రూతు కథలోని మిగిలిన భాగమంతా సంక్షిప్తంగా చెప్పాలి. (3,4 అధ్యాయాల సమీక్షలో వ్రాయబడినదంతా తిరిగి చెప్పాలి.) సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

**ప్రశ్నలు:** ఒక వేళ పిల్లలు పెద్దల కొరకు ఈ నాటికను ప్రదర్శించినట్టయితే వారు పెద్దలను 2వ అధ్యాయం నుండి ప్రశ్నలు కూడ అడగవచ్చు.

మీ ప్రాంతంలో పెరిగే ధాన్యపుమొక్క **పటం గీయండి.** ధాన్యపు కంకిని గీసినా చాలు. పిల్లలు దాన్ని చూస్తూ తాము కూడా గీయాలి. వాటిని ఆరాధనా సమయంలో పెద్దలకు చూపించి, రూతు మరియు బోయజు తమ కుటుంబాలతో ఆశీర్వాదాలను పంచుకోవడం ద్వారా వారిపట్ల ఎంతో శ్రద్ధ వహించారని ఆ పటాలు వివరిస్తాయని చెప్పాలి.

**చర్చ:** మన పట్ల శ్రద్ధవహించడానికి, మనలను గూర్చి చింతించడానికి దేవుడు మన కుటుంబ సభ్యులను ఏ విధంగా ఉపయోగించుకొంటాడో తెలిపే వివిధ ఉదాహరణలను చర్చించండి. పిల్లలు మరియు పెద్దలు ఉదాహరణలివ్వాలి. దేవుడు ఏ గొప్ప కుటుంబంలో మనలను శాశ్వత సభ్యులను చేశాడు? అని కూడ ప్రశ్నించండి.

**కవిత:** సామెతలు 31:10,15,20 మరియు 30 వచనాలను నలుగురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠతా చెప్పాలి.

**పెద్ద పిల్లలు:** రూతు 1:16–17లో రూతు పలికిన మాటలనుపయోగించి ఒక పాటను లేదా కవితను వ్రాయాలి.

**కంఠత వాక్యం:** ఎఫెసి 6:1–3

**ప్రార్థన:** "దేవా మా కుటుంబాలను బట్టి నీకు వందనాలు. మా తల్లిదండ్రులను గౌరవించడానికి మాకు సహాయం చేయండి. నీవు మాకు పరిచర్య చేసినట్టుగా మేం కూడ ఒకరికొకరం సేవ చేసుకోవడానికి సహాయం చేయండి. మా కుటుంబ సభ్యులందరు నిన్ను రక్షకునిగా తెలుసుకోవడానికి సహాయం చేయండి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net